ఆంధ్రపత్రిక ★ సారస్వతానుబంధం

1951 సం॥ ఏప్రిల్ 22-వ తేదీ, ఆదివారము

కథానిక:

ముక్తిమార్గం

శ్రీ రావి కొండలరావు

1

పార్వతీశానికి బుర్ర చాలా వేడెక్కి పోయింది వెయ్యికూడా నెత్తిన పెట్టి తూముకున్నాడు చురుకింది ఎంత సేపూ పంపారగొడవలే తప్ప, ఈ జీవితంలో ఏదీ అతనికి కష్టబడకుండా వుంది తెల్లారి లేచే సరికి 'ఇంట్లో బియ్యం లేవు, పుప్పు లేదు, పింగినాదం లేదు' అంటూ భార్య గోల "నాన్నా! బాళ్ళ ఎల్లాడు మూడు చక్రాల సైకిలు కొన్నాడు-నాకోనాన్నా!" అని ఓ కొడుకు 'నాన్నా కానీ' అని మరోడు- ఇలాగ తనని వేధించుకు తింటున్నారు సైగా పెళ్లీడు కొచ్చి కూతురొకత్తె తయారయి, నెత్తిమీద కూచుంది మూడు నాలుగు నెలల్నా తగలేస్తేనేగాని ఈ పిల్లవొదల్దు ఎక్కడికని తగ లేగలడూ? వున్న భూమే పోకిందటేడే తగలేసి, ఆరుపాయలు తెచ్చి పెద్ద కొడుక్కి పెళ్ళి చేశాడు వాడు పెళ్లాన్ని పెట్టుకుని పట్నం కాపురానికి ఆ వుద్యోగపు డబ్బే చాలదంటున్నాడు ఇహ- తనూ యాభై ఏళ్లవాడయ్యాడు - ఇంట్లో వాళా ఇదీగావుంది- ఈ పరిస్థితుల్లో తనబుర్ర వేడెక్కి పోదూ? ఇలా బుర్ర వేడెక్కి పోయిన పార్వతీశానికి రమణయ్య పంతులు అడ్డొచ్చేడు

"పార్వతీశం-"

"ఎవరూ? రవణయ్యా! రావోయ్!" ఆహ్వానించేడు రవణయ్యని రవణయ్య కూడా ఆకుక్కి మంచంమీదనే చతికిల పడ్డాడు పార్వతీశం తన పురాణం మొదలెట్టేడు

"చూశావా! సంసారం గొడవలూ నానా ఇదీగా వుంటాయి!"

"ఔను మరి "

"వెధవది-ఎంత ఛస్తున్నా బతికేదారి కనపడకుండా వుంది "

"అలాగే మరీ" రవణయ్య దీర్ఘంతీశాడు

"ఇంతా నేను ఛస్తున్నా-దమ్మిడీ ఆదాయం కనపడదు ఇంట్లో చూస్తే సెలకి నూర్రూపాయల ఖర్చు! ఇప్పటికి అప్పులు తుప్పులు తుప్పులుగా పెరిగిపోయి వున్నయ్"

"స్స్-చాలా చిక్కాకు"

ఊ! ఏం చెయ్యడం? చెప్పొచ్చేదేమంటే ఈ సంసారంలో పడిపోయి, ఇంత రామ కృష్ణా అనుకోడానికి కూడా వీలులేకుండా పోతోంది కదా అని విచారం!"

"హుం!"

"చూడూ! నీదగ్గిరో అర్ధ రూపాయి డబ్బులుంటే చూడూ! పొద్దున్నుంచి మా అబిడ్ జీలకర్ర కోసం తెగఛస్తున్నది-"

కూర్యో! ఖర్మమా-నీదగ్గిరేమన్నా వుంటుందేమోననే నేనూ వొచ్చేను అందరం కొట్టులాగేవున్నాం-"

"మరి చాలేదు" రెండు చేతులూ తలమీద పెట్టుకొని దీర్ఘంగా వేశా ఆలోచనల్లోపడి పోయేడు పార్వతీశం! రవణయ్య వెలవు తీసుకొని వెళ్లి పోయేడు

పార్వతీశానికి ఇదునువాడు రవణయ్య చిన్నప్పట్నుంచీ స్నేహితులు ఇద్దరూ వొక్కలాగే సంసారాన్ని వెళ్లబుచ్చుకుంటున్నారు పార్వతీశానికి చిన్నప్పుడు బళ్ళో చదువుతున్నప్పుడే ఎంతో కోరిగ్గా వుండేది భారత, భాగవతాలు చదవాలని బడిపుస్తకాలు చదవడానికే అవకాశంలేక పోగా ఈ మహాగ్రంథాలు కూడా ఎక్కడ లభ్యమవుతయో? ఎంతప్రయత్నించినా ఎక్కొడా దొరకలేదు పోనీ-'ఇంకా కాలంవుంది కదా ఎన్నటికయినా చదవకపోతానా' అన్నధైర్యం అతనిలో బాగా పని చేసింది

పెద్ద వాడయ్యాడు పెళ్లిచేసుకున్నాడు వుద్యోగం అంటూ వెప్పకోడానికేదీదొరక్కపోయినా సంసారరథాన్ని మాత్రం ఎలాగో తోలుకొస్తున్నాడు-అది ఈ నాడు మరీ కుంటుపడింది పెళ్లయిన కొత్తలో సే భాగవతాన్ని సంపాయించుకున్నాడు అదిప్పుడు జ్ఞాపకంవొచ్చింది నాలుగు పద్యాలు చదువుకుంటే ఇంతముక్తీ-మోక్షం! కుక్కి మంచం మీంచిలేచి, గదిలోకి వెళ్లి బూజుదులిపి భాగవతాన్ని తెచ్చి కూచున్నాడు "ఆహా! నువ్వురాసిన పుస్తకాన్ని చదివటానికే నాకు తీరిక లేకుండా చస్తూవుంటే- ఇంతపుస్తకాన్నీ నువ్వు ఎలాగ రాయగలిగేవయ్యా పోతనామాత్యా!" అన్నాడు ఈ మాటలు వినడానికి పక్కన ఎవరూలేరు కాబట్టి సరిపోయిందిగాని, లేకుంటే పార్వతీశానికి పిచ్చిహూడా ఎక్కిందని ఈ పాటికి పుకారు పుట్టివుండేది మొదటి పేజీతీశాడు 'అవిఘ్నమస్తు' అనుకున్నాడు.

"నాన్నా! ఎవరో వొచ్చేరు" వీధిలోంచి ఈకేక ధిన్న వొచ్చి పార్వతీశం చెవుల్లో పిడుగు పడినట్లు ఛెసింది

'ఎవరో ఇప్పుడే చావాలా' అనుకుంటూ లేచి వీధిలో కొచ్చేడు

"ఏం! పార్వతీశంగారు! కనబడ్డమేమానే శారు సంవత్సర మయింది నాదగ్గిర్నుంచి ఐదురూపాయలు పట్టుకెళ్లి-మరచి పోయినట్టుంది "

పార్వతీశానికి ఈసారి ఒళ్లంతా వేడెక్కిపోయింది వో నమస్కారాన్ని పారేస్తూ అన్నాడు

"ఔనుబాబూ ఔను! మీ దగ్గిర్నుంచి తెచ్చేను మళ్ళీ ఇచ్చేవరకూ మీకు మొహం ఎలా చూపించగల్నా అని కనపళ్ళేదు వొక్క రెండురోజులూరుకోండి- ఈ కొంప అమ్మేసయినా మీ ఋణాన్ని తీర్చుకుంటాను"

వొచ్చినాయన 'మరచిపోకండి' అని మళ్లీ హెచ్చరించి వెళ్లి పోయాడు

2

ఈ గొడవలతోనే నాలుగు రోజులు గడిచాయి పార్వతీశం పొద్దున్నే లేచి, స్నానంకానిచ్చి, దేవతార్చన పూర్తిచేసుకుని భాగవతాన్ని తెరిచేడు

"పార్వతీశం! నువ్వేనయ్యా భాగ్యవంతుడివి అ భాగవతాన్ని చదవటానికి నోచుకున్నావు" అన్నాడు రవణయ్య వొచ్చి కూచుంటూ ఈ వాక్యంవిన్నాక పార్వతీశం నిట్టూరుస్తూ గ్రంథాన్ని మూసేశాడు ఆ నిట్టూర్పుకి అర్థంఏమిటో రవణయ్యకి బోధపడ్లేదు

"మనవూళ్ళోకి స్వాములూరు వొకాయన వొచ్చాడయ్-గొప్పవాడిలాగే వున్నాట్ట! అద్భుతమయిన లేజంతో మెరిసిపోతున్నాట్ట! పిల్లల్లేనివాళ్లకి పిల్లల్నీ, భర్తలు లేనివాళ్లకి భర్తల్నీ, భార్యలు లేనివాళ్లకి భార్యల్నీ-"

"ముక్తిమార్గం ఏదన్నా చూపించగలడా?" అన్నాడు పార్వతీశం-ఇవన్నీ తనకెందుకూ ఏడవనూ అన్నట్టు

"వో! అదెగొప్పది ముక్తిబాందకలిగే మార్గాన్ని మూడురోజుల్లో చూపిస్తాట్ట!"

"వో మాటు ఆయన్ని చూసి ఛస్తే బావుణ్ను "

"వెళ్లాం పద ఎంతమందో ఆయన దర్శనం పొంది తరించిపోతున్నారు మనంకూడా వెళ్లాం-"

పార్వతీశం లేచి, గావంచాపైమీద పాతేసుకొని 'పద' అని రవణయ్యతో బయల్దేరేడు

3

విశాలమయిన పెద్దతోట మావిడిచెట్లు, జామచెట్లు, అశేకరకాలయిన చెట్లు ఏపుగా పెరిగివున్నై తోటమధ్య పెద్ద మర్రిచెట్టు చెట్టుకింద గడ్డాలూ, మీసాలూవున్న వొకాయన కూచునివున్నాడు కళ్లుమూసుకుని జాంతీర్థానికి వెళ్తూవున్నట్టువొస్తూపోతూన్నారు పార్వతీశం ఆయన్ని చూశాడు మహా తేజస్సుతో మెరిసి పోతూ వుంటాడనుకున్న పార్వతీశానికి ఆ గెడ్డాలాయన మొహంలో ఏ మెరుపులూ వురుములూ కనపళ్లేదు రవణయ్య అంటున్నాడు- "చూడూ! ఆ దివ్య మంగళ విగ్రహం! ఆహా!" అంటున్నాడు నమస్కారంకూడా చేశాడు పార్వతీశం కూడా నమస్కారాన్ని పెట్టుకున్నాడు ఎందరోజనం, పాలూ, పళ్లూ, ఫలహారాలూ ఇచ్చి మొక్కుతీర్చుకుంటున్నారు

"ఇలా తీసుకురండి" అంటూ వో పెద్ద మనిషి స్వాములారిపక్కన నించున్నాడు పళ్లన్నీ కుప్పలు కుప్పలుగా పడివున్నై, పార్వతీశం అంతా గమనిస్తున్నాడు ఈయన నిజంగా మహానుభావుడు- కాకుంటే ఇంత మంది మనుష్యులూ ఎందుకింత భక్తి శ్రద్ధలతో పూజిస్తారు? ఈయన్లో మహాత్మ్యం వుండితీరింది పార్వతీశానికి వొంటిమీద స్పృహలేకుండా పోతున్నాటు- ఆయన దగ్గిరికెళ్లి సాష్టాంగ నమస్కారం చేస్తూ "స్వామీ స్వామీ" అన్నాడు

"ఓ- పలకరించకండి- సమాధిలో వున్నారు—" అన్నాడు ఆయనశిష్యుడు పార్వతీశం మళ్ళీసమాధిలోంచి ఎప్పుడులేస్తారో కనుక్కున్నాడు "పన్నెండుగంటల వేళకి" అన్నాడుశిష్యుడు రవణయ్యపంతులూ,పార్వతీశం అక్కడే అలా కూచున్నారు ఎంతమందో వొస్తున్నారు- దణాలుపెడుతున్నారు "స్వామీ మాకు పిల్లల్లేరు" అనేవాళ్ళూ, "మా ఆస్తులుపోయినై దక్కించరా" అన్నవాళ్ళూ, "మా వ్యాపారాలు బాగుచెయ్యండి" అనేవాళ్ళూ అందరూ వొస్తున్నారు- పోతున్నారు యోగిగారు యెవ్వరికీ సమాధానం ఇవ్వలేదు ఇవ్వరట! వారు మౌనంగానేవుండి వాళ్ళ వాళ్ళలోట్లు తీరుస్తారని వాళ్ళవిశ్వాసం పార్వతీశం అంతాగమనించేడు "మహర్షి" అని నమస్కారాలమీద నమస్కారాలు పెడుతూనే వున్నాడు

అనుకున్న పన్నెండుగంటలవేళా వింది జనంరద్దీ చాలమట్టుకేం- పూర్తిగానేతగ్గిపోయిందని చెప్పొచ్చు యోగిగారుమెల్లిగా కళ్లు తెరిచి, నాలుగుమూలలూ వోమారుతీక్షణంగాచూసి, 'నారాయణ' అనిలేచారు పార్వతీశం పలకరించబోయాడుగాని శిష్యుడి కేకతో తగ్గిపోయేడు "వారు స్నానంచేసి, ఫలారంచేసివొస్తారు తిర్వాతిమాట్టాడుదురుగాని—" అంటూ శిష్యుడుగురువుగారి వెనకాలే వెళ్ళిపోయేడు

"వింటున్నావా రవణయ్యా! మహర్షి!" అన్నాడు పార్వతీశం "స్స్— మహాను భావుడు—" రవణయ్య ఇంకామెచ్చుకున్నాడు.

4

మహర్షులవారి స్నానాలూ సంధ్యలూ అయినా, పాలూ ఫలహారాలూఅరగించి 'శివ్' మని తేణుస్తూ మళ్లీ చెట్టుకింది ఆసనంమీద కూచున్నారు పార్వతీశం, రవణయ్యాయిద్దరూ ఆకల్నికూడా లక్ష్యపెట్టకుండా అలాగే వేచివున్నారు

"ఎవరబిరూ?" అంటూ ఆయనశిష్యుడి వేపు కళ్లు తిప్పేరు.

"మీదర్శనంకోసం, మీ దర్శనంకోసం వచ్చేంస్వామీ!" అన్నాడు పార్వతీశం

"స్సకే—స్సకే- ఏంకావాలిమీకూ?" బహుదీర్ఘంగా శ్వాసులవారు ప్రశ్న వేశారు

"ఈ భార్యా, పిల్లలూ సంసారం పిటిల్లోపడి విసిగిపోతున్నాం ముక్తిమార్గం కనపడక తిమతో " చేతులుజోడించి, వినయపూర్వకంగా పార్వతీశం విన్నవించుకున్నాడు

"అదా! రెండురోజులు ఆశ్రమంలో వుంటే మీకు బోధపడుతుంది రాత్రికిరండి- మీకు ఆ మార్గం చెపతాను నారాయణ" అని ఆయన ఆశీర్వదిస్తూ సమాధిలోపడిపోయేరు సెలవుతీసుకుని రవణయ్యా, పార్వతీశం వెళ్లి పోయేరు.

5

ఇప్పటికి ఐదురోజులయి స్వాములవారి కుశలూచేస్తూ పార్వతీశం వేదాంతం సారాన్ని గ్రహించుకున్నాడు ఆయన చెప్పిన సారాంశం వొక్కటే! ఇరవైనాలుగ్గంటలూ ఇంకో చింతలేకుండా 'నారాయణస్మరణ' చెయ్యటమే! అంతే! పార్వతీశం నిజంగా 'ఇంతేనా' అనుకుని ఆరాధిస్తున్నాడు

మహర్షులవారుమౌనం అవూర్నించి ఎత్తేసి ఇంకోవూరు పోయేరు ఆ ఆశ్రమంలోనే ఇప్పుడు పార్వతీశం 'నారాయణస్మరణ' చేస్తూ కాలక్షేపం చేస్తున్నాడు భార్యా బిడ్డలు ఏంకానీ! తనకి అక్కర్లేదు!

నాలుగు రోజులతర్వాతి రవణయ్య వొకవార్త తీసుకొచ్చేడు "పార్వతీశం విన్నావా" మనస్వాములారు వొట్టి దొంగముండా కొడుకట! పక్కవూరికిపోయి ఎవరింట్లోనో దొంగతనం చేశాట్ట-వేలకొద్దీ రూపాయిలూ, బంగారం, పోలీసులు పట్టుకున్నారు అతని మీద ఏవో ఆరాలు తియ్యగా బోలెడంత డబ్బూ ఒంగారంవుందట! ప్రజల్ని ఇన్నాళ్లు ఇలా మోసం చేసినందుకు దండనలు కలిగినట్ట! పార్వతీశం చిన్నచిరునవ్వు నవ్వేడు "వారు ప్రజల్ని మోసం చెయ్యలేదోయ్-నాకు ముక్తిమార్గం చూపించినట!

చిన మహానుభావుడు-నారాయణ!" పార్వతీశం కళ్లుమూసుకున్నాడు రవణయ్య దీర్ఘంగా నిట్టూరుస్తూ వెళ్ళిపోయేడు

6

పార్వతీశం ఇవుడు మహాజ్ఞాని! మహర్షి! వేల కొద్దీ జనం ఆయన దర్శనానికి వొస్తున్నారు మొహంలో తేజంకంపిస్తున్నది స్నానాలూ, నిద్రాహారాలూ లేకుండా ఆయన కేవలం వొక్కటే నారాయణస్మరణ!! ఎవరు ఏకోరికతో ఆయనని దర్శిస్తే, ఆయన కూట్టాడకుండానే ఆకోరిక నెరవేరుతున్నదట!

కృతిమించి రాగానపడుతున్న మణిపుర సంస్థానపరిస్థితి

మణిపూర్ సంస్థానానికి చుట్టుకున్న ప్రధానమైన యీతిబాధ పారిశ్రామిక వస్తువుల అభావం, కంట్రోలు ధరకంటూ యే వస్తువూ లభించదు దానికి దానికి బహిరంగంగా దొంగబేరాలు, చుక్కలు చూస్తున్న విపరీతమైన ధరలు నూలుకొరతవల్ల ప్రజలు పడుతున్న బాధలు యిన్నిన్ని కావు మణిపూర్ సంస్థానంలో మొత్తం 120,000 చేనేతమగ్గాలున్నట్టు ప్రభుత్వపు అందనాలవల్లనే తెలుస్తున్నది అంటే నెలనెలా 10,80 బేళ్ల నూలు జనానికి అందజేయవలసి వుంటుంది ఇక్కడి ప్రజలకు, వ్యవసాయం తరువాత రెండవ ప్రధానమైన వృత్తి చేనేత ఇక్కడి సాంప్రదాయాచారాల ప్రకారం ప్రతియిల్లాలూ, చేనేతలో తప్పనిసరిగా ప్రవీణత సంపాదించివుండాలి నేత చేతగానికన్యకు పెళ్లి గావటం కూడా కష్టం

2

ఇప్పుడు సంస్థానానికి కేటాయించబడుతున్న నెలసరి నూలుకోటా 65 బేళ్ళు మాత్రమే ఈ మొత్తంలోకూడా 45 బేళ్ళకు మించి సప్లయి కావటంలేదు అందుచేత, నూలు దొంగ మార్కెటు ఆకాశ పథానికి లేచింది పైకం గనక పుష్కలంగా చేతిలోవుంటే ఎంత నూలు కావలిస్తే అంత దొరుకుతుంది వర్తకులు చట్టాలనూ, పరిధులనూ ఉల్లంఘించేసి, బయటినుంచి కావలసినంత నూలును దింపి చీకటి బేరాలు విరివిగా సాగిస్తూవున్నారు దొంగ మార్కెట్ ధర మామూలు కంట్రోలు ధరకు రెట్టింపుగా వుంది దొంగమార్కెట్ కేసుక్రింద, ఇప్పటి వరకూ శిక్షణపొందిన వ్యక్తి ఒక్కడంటే ఒక్కడు మాత్రమే అది నెలరోజులశిక్ష

వ్యావసాయి కోత్పత్తులకూ, పారిశ్రామిక వస్తువులకూ ధరలలో విపరీతమైన వ్యత్యాసాలు రావటం కారణంగా ప్రజలలో తీవ్రమైన అసంతృప్తి ప్రబలుతున్నది ఇంతేకాక, వ్యాపారులంతా సంస్థానేతరులే కావటంచేత, ఈ క్రోధం, సంస్థానేతరులైన వారందరిమీదుల కచ్చిక్రింద పరిణమించుతున్నది

ఇక గ్రామీణ ప్రాంతాల పంగతి మైదాన ప్రదేశాలమీద యెక్కడా త్రాగటానికి మంచినీరు లేదు బోరింగ్ పంపులనేవి యెక్కడా అపరూపం అందుచేత కర్మంజాలక యే ప్రాంతంలోనైనా యే అంటువ్యాధిగాని బయలు దేరిందంటే, విచ్చలవిడిగా వ్యాపించిపోతుంది వైద్యసహాయస్థితి యెంత అధ్వాన్నస్థితిలో వుండాలో అంత అధ్వాన్నస్థితిలో వుంది

పరఫరా సౌకర్యాలూ, విద్యావ్యాప్తీ కూడా చాలా అధోగతిలో వున్నయ్

భూములకు గవర్నమెంటు పిస్తుతిగ్గించాలనీ, కట్టుబట్టలుకూడా పరిమితం చెయ్యాలనీ వ్యవసాయదార్లు ఆందోళన చేస్తున్నారు సోషలిస్టులు ఈ ఉద్యమానికి నాయకత్వం వహించుతున్నారు

1949లో ఈసంస్థానం భారతదేశంలో కలిసిపోయినప్పుడు జనానికి పెద్ద పెద్ద ఆశలెన్నో కలిగినై కాని ఈ సంవత్సరన్నర పరిపాలనతోనూ, ప్రజలకు నిరాశ పుట్టుకొచ్చింది చిఫ్ కమిషనర్ పరిపాలనక్రింద, ఈ అవధిలో ప్రజాదృష్టిని ఆకర్షించగల యే ప్రధానమైన నిర్మాణ కార్యక్రమాన్నీ ప్రభుత్వం ప్రారంభించలేకపోయింది

విలీనీకరణపూర్వం, ప్రజలకు, వయోజన వోటింగు పద్ధతిని శాసన సభను ఎన్నుకునే హక్కు వుండేది మంత్రివర్గం, కొంతవరకు, యీ శాసన సభకు బాధ్యత వహించేదిగా వుండేది ఆయి కారణాలుగా, ఈ విలీనీకరణ రాజకీయంగా ఒక అడుగు వెనక్కు వేయటంగా వున్నదని ప్రజలు అసంతృప్తి చెందుతున్నారు

స్థానిక స్వపరిపాలనా పద్ధతి అంటూ అసలు యెక్కడా లేకేలేదు రాజధాని నగరంలో మొత్తం 120,000 వరకూ జనాభా వుంది, కాని పురపాలక సంఘమంటూకూడా ఏదీ లేదు ప్రతి చిన్న విషయానికి మనిషి మనిషీ ఎకాయెకి ప్రభుత్వానికి వచ్చి చెప్పుకోవాలి

పర్వత ప్రాంతాల పరిపాలన యావత్తూ మిరాసీదారుల ద్వారా జరుగుతోంది యీ ఆటవిక ప్రజలనుంచి, ఒక ఫలానా సుంకం అని లేకుండా కుటుంబానికి 8 రూపాయల చొప్పున భరవసాను వసూలు చేస్తున్నారు

వీటి అన్నిటిమూలంగానూ, ప్రభుత్వం పట్ల తీవ్రమైన ద్వేషం వ్యాపించుతోంది 'మణిపూర్ మణిపూర్ ప్రజలదే' అన్న నినాదం సర్వత్రా వినిపించుతోంది ఇక్కడవున్న రాజకీయ పార్టీలలో ఈసంస్థానాన్ని అస్సాంలో కలిపివేయాలనే అభిప్రాయానికి ఒక సోషలిస్టులు మినహా తక్కినవారెవ్వరూ సుముఖులుగాలేరు

గతమార్చిలో ప్రభుత్వం రాజధానిలో ప్రదర్శనాన్ని యేర్పాటు చేసింది కానీ వ్యతిరేకంగా ప్రజలు నినాదాలుచేస్తూ పెద్ద పెద్ద ప్రదర్శనాలు చేశారు ప్రభుత్వం సభల మీదనూ, ప్రదర్శనాలమీదనూ ఆంక్షలు విధించవలసివచ్చింది స్థానిక కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన చాలామంది నాయకులను అరెస్టుచేశారు కాంగ్రెసుపార్టీ సంస్థానమంతటిలోనూ బలమైన పలుకుబడిని కలిగియున్నది

కమ్యూనిస్టుపార్టీ సంగతి అలా వుంచగా, సంస్థానంలోవున్న తక్కిన రాజకీయపార్టీలన్నీ, చాలావరకు పట్టణప్రాంతాలలోవుండే మధ్యతరగతిప్రజలలో ప్రచారంచేస్తూవుండై కమ్యూనిస్టుపార్టీ ఒక్కటి మాత్రం 1948 తదాది కిసానుసభ ద్వారా పల్లెపట్టులలోకి చొచ్చుకుపోవటానికి తీవ్రంగా ప్రయత్నించుతున్నది "ప్రజారాజ్యస్థాపన", "దున్నేవాడిదేభూమి"-ఇది వారి ప్రధానమైన నినాదాలు గ్రామీణప్రాంతాలలో చెలరేగుతున్న యే అల్లరులకైనా వ్యావసాయక విప్లవమే ప్రధానకారణంగా కనుపించుతున్నది

ప్రభుత్వానికి ప్రతిభావంతులైన ఉద్యోగులు లభించకపోవటం పెద్ద చేదుదగావుంది అభివృద్ధిపథకాలు యెన్నో సిద్ధంచేసి వుంచారు సంస్థాన ప్రభుత్వం 60 లక్షల రూపాయలు అభివృద్ధి పథకాలక్రింద ఖర్చుచెయ్యటానికి నిర్ణయించివుంది ఇవన్నీ భారత ప్రభుత్వం అనుమతితోపాం ఆగివున్నయ్

ప్రభుత్వానికి వచ్చే పాలీనా ఆదాయం, రు 35,67,000 దాల్లా రు 13,38,000 భూమి సిస్తుమీద వచ్చేదే ఈ ఆదాయంలో 5,50,000 పోలీసు శాఖక్రిందనూ, 5,40,000 లు విద్యాభివృద్ధికిందనూ, 2,10,000 వైద్యశాఖ క్రిందనూ, 2,90,000 పరిపాలనా వ్యయంక్రిందనూ ఖర్చవుతోంది

ఇలాంటి దుస్థితిలో ప్రభుత్వంమీద అసంతృప్తి వ్యాపించుతున్నదంటే దాల్లో ఆశ్చర్యకారణ మేమీలేదు ఈ పరిస్థితిని చక్కదిద్దటానికి అవసరమైన చర్యలు వెంటనే తీసుకోకపోతే, విషమస్థితి యేర్పడటానికి యెలాంటి అభ్యంతరమూలేదు

దేశరక్షణదృష్ట్యా ఈ సరిహద్దున వున్న ఈ సంస్థానం యెంతో ప్రధానమైన కీలకస్థానము ప్రజలకుంటే న్యాయమైన వాంఛితాలను తీర్చటానికి వెంటనే పూనుకుని, విషమస్థితి వ్యాపించకుండా చూసుకోవాలి ఎంత త్యాగమైనాచేసి పారిశ్రామికసరకులను విరివిగా సరఫరాచేసి కంట్రోలు ధరలకు ప్రజలకు లభించేలా చేయాలి ముఖ్యంగా నూలును విరివిగా అందచేసి ప్రజల చేతివృత్తిని నాశనమైపోకుండా కాపాడాలి

కేశ సంపదకు

రీటా కుదుళ్లకు బలమునిచ్చి నిగనిగలాడు నిడుపాటి కురులను పెంచే అద్భుతమైన హెయిర్ టానిక్ తలవెంట్రుకలు రాలుట, నెరయుట, చుండు, బట్టతల మొదలైన కురుల వ్యాధులకు రీటా అమోఘమైనది మీరు కూడా నేటినుండియే రీటా వాడుడు

రీటా
హెయిర్ టానిక్

గుజ్జనగూళ్లు

అల్లుని అభిమానం

ఒక వూళ్లో బాబయ్య అనే యువకుడు వుండేవాడు మంచి సేద్యగాడు భార్య కాపురానికివచ్చి సంవత్సరము కావచ్చింది అత్తమామగారింటికి పోయి రావాలని భార్యతో ప్రయాణ మైనాడు

బాబయ్య పొయంత్రం కి గం వేళకు మామగారి వూరి దగ్గరకు చేరుకొన్నాడు అక్కడ కొందరు వేటకొండ్రు పులిని చంపారు కొనవూపిరితో పడివుంది దారి ప్రక్కన పోతు బాబయ్య చూశాడు వేట కొండ్రు ఆప్రక్కనే విశ్రాంతిగా వున్నారు. ఏమండోయి ప్రాణం పోలేదని ఒక పెద్దరాతిని పులిపొత్తిన మోదాడు ఇప్పుడు పచ్చింద న్నాడు వేటకొండ్రు భలే సన్నారు

మరల బాబయ్య దారి తీశాడు ఏమి నా శక్తి చూశావా పులిని చంపాను మీవూళ్లో నీ తమ్ములు, నీ కొడుళ్లందరూ నన్ను పిలువాలంటే - పెద్దపులిని చంపిన బాబయ్య బావా అంటేకాని పలుకనుకూడా అని భార్యతో అన్నాడు ఆమె సరే అన్నది

భార్యా భర్తలు ఇల్లు చేరుకొన్నారు సాయంత్రమైంది అత్తగారు బాబయ్యకు నీళ్లందిచ్చింది చాల సంతోషించింది బాబయ్య అక్కడున్న మంచముపై కూలబడ్డాడు భార్య ఇంట్లోకి వెళ్లింది పొరుగిండ్ల అమ్మలక్కలంతా మాగారు ఎవేవో కబుర్లు చెప్పుకొనేసరికి రాత్రి అయినది భోజనానికి రమ్మని భార్య తమ్ముడు పిలిచాడు బాబయ్యను మాట్లాడనేలేదు విసిగి బావగారిని నీకేలేపు అని అక్కగారితో చెప్పాడు కాదురా పెద్దపులిని చంపిన బాబయ్యబావా అంటేగాని మా అయన లేవడంది బాబయ్య భార్య

సరే అని పెద్దపులిని చంపిన బాబయ్య బావా లెమ్ము అనేసరికి దిగ్గునలేచి వాణ్ణి కౌగలించాడు వాని సహాయంతో యింట్లోకి వెళ్లాడు రాత్రిలో బాబయ్యకు కళ్లుకానరావు చీకటి పడినతోడనే చూపు కూన్యం దీనికి లేచికటి అంటారు

మరుదినం అత్తగారిపొలం కల్లంచేసినారు పగలంతా బాబయ్య పొలంలోనే వుండి సాయంత్రం పశువులను తోలుకొని ఇంటిదారి పటాడు ఊరిదగ్గిరికి వచ్చేసరికి ప్రొద్దుకుంకింది కళ్లు మసకు కమ్మింది ఆలోచించాడు బర్రె తోకసహాయముతో నడుస్తున్నాడు ఊరి ముందరవున్న కసవు దొడ్డుల దగ్గిర కసవు తినేదానికి అడ్డుదారి పట్టింది అద్భుత చేరిన ఆడవాండ్రు చీవాట్లు పెట్టారు తుమించండమ్మా కసవు తినే రకంగనుక - నాకు అదుపులోకి రాదు బాధపడుతున్నా కొంచము తెరువుకువచ్చేలాగఅదిలిస్తేతినేస్తేమి! అన్నాడు బాబయ్య పకపకని బళ్ళెను తెరువు పట్టించారు ఇంటిదగ్గరకు వచ్చేసరికి కసరుకొని, తోక విదిలించి రివ్వున ఇంట్లోకి దూరింది పొదుము మన బాబయ్యగతేమి! మెల్లగా అడుగులో అడుగు పెడుతూ పోతున్నాడు విధిలేక కల్లంలో పండిన ధాన్యాలు నింపేదానికిగాను అక్కడ పాతర తీసినారు బాబయ్యగారికి కళ్లు కానరావు- దబేలున పాతరలో బడ్డాడు ఏమీతోచలేదు- విచారంలో బడ్డాడు

బాబయ్య మరిది బావగారు రాలేదేమి, అని-ఓ పెద్దపులిని చంపిన బాబయ్యబావా ఎక్కడున్నావు - అని బిగ్గరగా అరిచాడు - "ఏమిరా ఎందుకు అరుస్తున్నావు ఇదిగో పాతరలో వున్నాను రమ్మన్నాడు

ధాన్యాలు నింపేదానికి యీపాతర పరిపోదురా - ఏదీ గడ్డపార తీసుకొనిరా - అన్నాడు బాబయ్య సరే ఉదయం ఆలోచిస్తాము రమ్మని పైకి లాగినాడు - వాని సహాయంతో ఇంట్లోకిపోయి కంచంముందు కూలబడ్డాడు

అత్తగారు మంచిబంటలు చేసింది పూరీలు వడ్డించి లోనికి పోయింది - మరల వచ్చేసరికి వారింటిలో వున్న ఆవుదూడ కంచంలోని పూరీలన్నీ కబళించింది బాబయ్య పూరకే తీవిగా కూర్చున్నాడు ఏమి చాయనా లేగ పూరీలు తింటుందే - అన్నది అత్తగారు ఔ నత్తమ్మ దూడంటే నా కెక్కువ ముద్దుకద మా యింట్లోకూడ ఇంతే రెండు కబళాలైనా అది తినందే నేను ముట్టను - నీ బిడ్డను విచారించు నా సంగతి అన్నాడు బాబయ్య - సరేఅని ఎదో వడ్డించి అప్పడాలు లేబోయింది బాబయ్య అల్లుడుగారు దూడను అవతలకు నెట్టాడు-అత్తగారు మరలవచ్చింది మరి వస్తావా అని జోరుగ లెంపకాయ వేశాడు - అబ్బో వచ్చాను అంది - అత్త ఎంతదెబ్బ కొట్టావురా నాయనా! అని అంగలార్చింది అది నా అలవాటత్తయ్య - మా ఇంటిదానిని పూరగాయలు వడ్డించే టప్పుడు పరఎంగా లెంపకాయ వేసి అలవాటు అడిగి చూడు కావలిస్తే నీ బిడ్డను అన్నాడు బాబయ్య - సరే చేసేదేమని అత్తగారు వూరుకున్నారు

వంటలన్నీ బాగా వున్నాయి దబాయించి తిందామనుకొన్నాడు అరకడుపు తినేసరికి జ్ఞాపకం వచ్చింది తల్లిగారు చెప్పినమాట - అత్తవారింటికి పోతే మూత్ర్యంగా కాలం వెళ్లబుచ్చిరమ్మని - వన్ను తిండిపోతు అంటారేమో అని చాలించి లేచాడు

పొదుము బాబయ్య అల్లుడికి రాత్రి నిద్ర పట్టలేదు ఆకలిమంట యెక్కువైనది ఆలోచన తిట్టింది భార్యనులేపాడు ఏమే నీకేమో తెలివిదానవని మీ అంటుంటిగదా? ఏదీ యీనాడుచేసిన పూరీలు, గారెలు లడ్డు ఎక్కడుంచారో చెప్పు చూశామన్నాడు బాబయ్య అల్లుడు ఆ! ఏముంది మా అమ్మ పంచం దగ్గరనే దీరువాపైనే వుంచారు అన్నది ఆహా 'తెలివిదానవే అన్నాడు భార్యను నిద్రపోనిచ్చి మెల్లగా పోయితినాలనుకొని తినతలుపాగ తీసి తన మంచము కాలికి కట్టి దానిసహాయంతో దీరువా పైనున్న పిండివంటలు తినడానికి ప్రారంభించాడు ఇంట్లోవున్న ఆవుదూడ, దానికి గుడ్డలను కొరికే అలవాటుగాన బాబయ్య తలపాగను మధ్యన కొరికేసింది ఆసందడికి మామగారు కొంచెము గట్టిగా దగ్గిరి బాబయ్య అల్లుడికి గాబరాకల్గి మెల్లగా తిరిగి తనమంచము చేరుకోవలెనని తలపాగను పట్టుకొని పోగా పగంతునక చేతికివచ్చింది దూడ చేసినపని అనుకొన్నాడు చేతులు చాచుకొంటూ పోగా అత్తగారికాళ్లు తగిలాయి అత్తగారు దిగ్గున లేచేసరికి "అత్తయ్యగారు తుమించండి నా అలవాటుగ్గా నీకు చెంపకాయలేశాను నాపొరపాటు ఏమనుకోంటారోఅని మీపాదాలబడి ప్రార్థిస్తాను అన్నాడు బాబయ్య అత్తగారుతుమించి అతనిమంచము దగ్గరకు తెచ్చి విడిచింది

ఆకలితీరేదానికి అభ్యంతరము కల్గిందని రెండులడ్లు చొక్కాజేబులో దాచుకొన్నాడు కొంతసేపటికి పద్దు అడిగింది బాబయ్య అల్లుడు లడ్డు ఒకటి మెల్లగా మెక్కాడు రెండోలడ్డు నోటిలోపెట్టుకొనే పడుకోనికి మామగారు అలవాటు ప్రకారం లేచాడు బాబయ్య అల్లుడిగారికి లడ్డుతినే దానికి అవకాశం దొరకలేదు నిద్రపట్టింది తెల్లవారింది ఏం! బాబయా నీదబడి అమాంతంగా వాచిందేమిటికని అత్తగారు అడిగారు మాటలురాక ముఖంవిరుస్తు ఔనని తలవూచాడు అయ్యో ఏం కర్మం రాకరాకవచ్చిన అల్లునికి దవడవాపు గల్గిందని విచారిస్తు ఒక నాటు కమ్మవైద్యున్ని పిలిపించారు అతడు దానిని తడివిచూచి, ఏదోపనరుపేస్తాను అని గదిరూపాయలు లాక్కొని బాబయ్యను మరుగునకు పిలచి చీవాట్లు పెట్టె